# అంబేద్కర్ విగ్రహాన్ని తీస్తే ఊరుకునేది లేదు

- అంబేద్కర్‌ని ముట్టుకుంటే ఎంతటి త్యాగానికైనా సిద్ధం
- అంబేద్కర్ కూడలిని జంక్షన్ చేయాలి
- అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బొల్లంపల్లి రాజు





**భీమదేవరపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తీసి పక్కన పెట్టేందుకు నేషనల్ హైవే అధికారులు సిద్ధమయ్యారు. అంబేద్కర్ విగ్రహం తొలగిస్తున్నారన్న వార్త తెలుసుకున్న అంబేద్కర్ సంఘం నాయకులు దళిత సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని విగ్రహాన్ని తొలగించొద్దంటూ అంబేద్కర్ ఉన్న చోటును జంక్షన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బొల్లంపల్లి కాంతారావు మాట్లా డుతూ విగ్రహాన్ని ముట్టుకుంటే ఎంతటి త్యాగానికైనా వెనకాడ బోమన్నారు. మరోవైపు ఆర్టీసీ అధికారులు ఆర్టీసీకి సంబంధం చిన స్థలంలో విగ్రహాన్ని పెట్టవద్దని అధిక సంఖ్యలో సిబ్బందిని మోహరించినారు.
దీంతో ముల్కనూర్ అంబేద్కర్ కూడలి బస్టాండ్‌ప్రాంతంలో అయోమయ వాతావరణం నెలకొని ఉంది. దళిత సంఘాల నాయకులు విగ్రహాన్ని మమ్మల్ని అడగకుండా ఎలా తొలగిస్తారని తహసిల్దార్ను ప్రశ్నించగా అంబేద్కర్ సంఘం నాయకులు దళిత నాయకులకు తెలియకుండా కుండా విగ్రహాన్ని ముట్టుకునేది లేదని హామీ ఇచ్చాడు. తొలగించవద్దన్న డిమాండ్‌ను ఉన్నతాధికారులకు చెబుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ తూముల సదానందం మేకల చేరాలు ద్యాగల సారయ్య మాదుగుల అశోక్ వెల్తూరి ప్రేమ్ రాజ్ దాట్ల రాజు బుసుమల్ల రాజు తాడూరి చిరంజీవి మాదుగుల పోచయ్య గొర్రె సదానందం గజ్జల రమేష్ పోగుల శ్రీకాంత్ గడిపే బిక్షపతి వేముల జగదీష్ చిట్యాల కిరణ్ సీతంపేట భాస్కర్ పాపక్క సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశ వర్కర్‌గా బోయిని స్వరూప

### టీబి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తింపు



**భీమదేవరపల్లి మార్చి 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న బోయిని స్వరూపకు ఉత్తమ ఆశా వర్కర్ గా ప్రశంస పత్రం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అందించారు. మార్చి 24 ప్రపంచ టీబి దినోత్సవ సందర్భంగా కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, జిల్లా టిబి వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు లు టీబీ వ్యాధిగ్రస్తులకు ఈమె చేసిన విశిష్ట సేవలకు గానుబోయిన స్వరూపకు ప్రశంసా పత్రం అందించారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్ కు బెస్ట్ ఆశ అవార్డు రావడం పట్ల డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఇతర సిబ్బంది అభినందించడం జరిగింది.

## రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం..!

- నాసిరకం మెటీరియ్యల్ వాడకం
- కానరాని ఆర్అండ్‌బి.... అధికారుల పర్యవేక్షణ
- చనుపల్లి గ్రామ రైతులు ఆరోపణలు



**కోదాడ/అనంతగిరి, మార్చి 24 (నినాదం న్యూస్):** కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులతో జరు గుతున్న రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నాయని, ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా ఇక్కడ నిర్మించిన రోడ్డు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారాయిని అనం తగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన ముస్కు మధుసూదన్ రెడ్డి,కుమ్మరి గురవయ్య,ముస్కు హనుమారెడ్డి ,సోమిరెడ్డి భూపాల్ రెడ్డి, మద్ది లక్ష్మారెడ్డి, వై.ఎల్లయ్య,బెంజి మెన్,కే.ఎల్లయ్యపలువురు రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం విలేకరులతో రైతులు మాట్లాడుతూ... శాంతినగర్ గ్రామం నుండి చునుపల్లి వరకు సుమారు 20 కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెటీరియల్‌ను ఉపయోగించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణం చేస్తున్న రహదారిపై నీటిని కూడా ఎక్కువగా కొట్టడం లేదని, దీంతో రహదారి తొందరగా పగుళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు.మరోపక్క రోడ్డు నిర్మాణంలో ఏర్పాటు చేసే కల్వర్టు లో ఎక్కడ ఇనుప సువ్వలు వాడలేదని రైతులు పేర్కొన్నారు. రహదారి నిర్మాణం కోసం రైతులను కలిసి మాట్లాడింది కూడా లేదని, ఇష్టానుసారంగా మార్జిన్ తీసి ఎక్కువ మొత్తంలో రైతుల భూములు కోల్పోయే విధంగా రహదారి నిర్మాణం జరుపుతున్నారని ఆరోపించారు.నాసిరకం మెటీరియల్‌ను, డస్ట్‌ను, ఐరన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. రోడ్డు పోసే క్రమంలో వాడిని మట్టి కూడా వర్షం వస్తే కొట్టుకోబోయే ప్రమాదం ఉందని రైతులు ఆరోపించారు.నిర్మాణం జరుగుత్ను రోడ్డు పనుల సమయంలో అర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణే లేకుండా పోయింది. దీంతో గుత్తేదారులు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని ఇప్పటికైనా సంబందిత అధికారులు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

**నాణ్యతలో రాజీపడటం లేదు...**

**- ఆర్ అండ్ బి ఏఈ సత్యనారాయణ**

అనంతగిరి మండలం శాంతినగర్ నుండి చనిపోయిన వరకు నిర్మించే రహదారి నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడటం లేదు. కాంట్రాక్టర్ సైతం పలుమార్లు ఆదేశాలు జారీ చేశాం. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలి. తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటాం. రహదారి నిర్మాణంలో ప్రజలు సహకరించాలి.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

- జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ



**కోదాడ/నడిగూడెం,మార్చి 24 (నినాదం న్యూస్):** ఈనెల 29వ తారీఖున సూర్యాపేట జిల్లాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ మాల కులస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు నడిగూడెం మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కన్వీనర్ గుజ్జు ఆంజనేయులు, నడిగూడెం మండల మాల మహానాడు అధ్యక్షుడు కొమ్ము రమేష్, జిల్లా మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్ ,మహిళా నాయకురాలు అరుణ, మెట్టు ఇంద్రజ,మద్దెల వీరబాబు, గోసు నాగరాజు, సాయి, లవ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘన నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్):** చిన్ననాటి మిత్రుడు పిట్టల యుగంధర్ దశదిన కర్మకు విశ్వకర్మ సంఘం కుడ కుడ ప్రధాన కార్యదర్శి కోసనోజు శ్రీనివాస చారి , గౌడ సంఘం కుడ కుడ అధ్యక్షుడు బూర శేఖర్ హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు తమ మధ్యన లేకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఇటీవల తన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంతంగి సాలయ్య, గంగరబోయిన యుగేందర్, సర్దార్, లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణ అభినందనీయం



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్):** చిన్నతనం నుండి అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కుమారుడు మరణించడంతో అతని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. సోమవారం చివ్వెంల మండలం గాయ వారిగూడెంకు చెందిన కుంచం వెంకట లక్ష్మయ్య శ్రావణి కుమారుడు కుంచం వంశీ విగ్రహాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ తో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వంశీ విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కుమారుడి జ్ఞాపకార్థం వ్యవసాయ క్షేత్రంలో విగ్రహ ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోదరుడు వినయ్ స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 58 దరఖాస్తులు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్)** ప్రజావాణి కార్యక్రమానికి 58 దరఖాస్తులు అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భూ సమస్యలకు సంబంధించి 22, డిఆర్ డి ఏ 9 ,పంచాయతీరాజ్ శాఖ 06, ఇతర శాఖలకి సంబంధించి 21 దరఖాస్తులు అందాయని తెలిపారు. దరఖాస్తుదారుల ప్రతి సమస్యను పరిష్కరించడమే ప్రజావాణి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అప్పారావు, డిఇఓ అశోక్, డిపిఓ యాదయ్య, సిపిఓ కిషన్ ,సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు ఆశ వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

## నలబై, యాబై గజాల ఇళ్లకు 100% పెనాల్టీలు వసూలు చేయడం ఏంటి?

- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం న్యూస్):** తెలంగాణ బడ్జెట్ సమా వేశాల్లో భాగంగా సోమవారం జరిగిన చర్చల్లో నలబై, యాబై గజాల ఇళ్లకు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లు, అపరాధ రుసుము విధింపుపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నలబై, యాబై గజాల ఇళ్లకు 100% పెనాల్టీ వసూలు చేస్తూ మూడేళ్ల నుంచి ముందుగానే ఆస్తిపన్ను వసూ లు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. కొన్ని రెసిడెన్షి యల్ ఇళ్లకు కమర్షియల్ టాక్స్‌ల మాదిరిగా ఆస్తి పన్ను విధించడం ఏమిటి? అన్నారు. కుక్కల బెడద సమస్య నగరంలో తీవ్రంగా ఉన్నది, వెంటనే ప్రభుత్వం కుక్కల బెడద సమస్యకు తగిన చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం వెంటనే ఆస్తిపన్ను విధింపుల విషయంలో పునః సమీ క్షించి రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు ఆస్తి పన్ను బూచి నుంచి ఉపశమనం కలిగించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద వివరించారు.

## మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి




**సూర్యాపేట ప్రతినిధి మార్చి 24 (నినాదం న్యూస్) :** మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి హ్యాండీక్రాఫ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్‌లు మైనారిటీలు దళితులు ఆది వాసీలపై దాడులకు పాల్పడుతూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ కోసం శాంతి, అహింస సిద్ధాంతం వ్యాప్తి చేస్తూ భావి భారత ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల భారత జోడో యాత్రను నిర్వహించారని గుర్తు చేశారు. బిజెపి నుండి దేశాన్ని రక్షించాలని తెలిపారు. సవ వేశంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ , ఏఐసీసీ నాయకులు రాజేశ్వరరావు,మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణిశ్రీనివాస్,కౌన్సిలర్ వేములకొండ పద్మ పాల్గొన్నారు.


## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు**



**కోదాడ,మార్చి 24(నినాదం న్యూస్):** ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో గల మసీదు లో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలువిజయవంతం కావాలన్నారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న కందుల కోటేశ్వరరావును ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి, కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లు వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, చిత్తలూరి శివయ్య, కొండల్ రెడ్డి,బొజ్జమియా, ధావల్, కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితో మానసిక ప్రశాంతత



**చింతపల్లి, మార్చి 24(నినాదం న్యూస్):** దైవభక్తితో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండలంలోని కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో సోమవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,కుర్మేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, నాయకులు ఉజ్జిని విద్య సాగర్ రావు,దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్ రెడ్డి,నాదిరి శ్రీశైలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,ఆకుతోట నర్సింహా,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,పందుల సత్తయ్య,కుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్,ఇంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ గట్టు లక్ష్మిమైసమ్మ మాత ఆశీస్సులు పొందాలి



**చింతపల్లి, మార్చి 24 ( నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆశీస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన సోమవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,నాయకులు దండేటికార్ ప్రసాద్, మాజీ సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్,యం.డి ఖాలేద్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి, వింజమూరి అరుణ్ కుమార్, వింజమూరి లక్ష్మయ్య,పూజారి గండికోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత...

కోదాడ/అనంతగిరి,మార్చి 24(నినాదం న్యూస్) 11 బస్తాల అక్రమ పిడిఎస్ బియ్యాన్ని అనంతగిరి పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన జగన్నాథం నరేష్, పుట్ట బంతి వెంకటలక్ష్మి అను ఇద్దరూ ఆటోలో అక్రమంగా పిడిఎఫ్ బియ్యం 11 బస్తాలు సుమారు నాలుగున్నర కింటాలు తరలిస్తుండగా సివిల్ సప్లై డిటి మైల రామిరెడ్డి తో కలిసి సంయుక్తంగా పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు

## ఓ ప్రియమైన విద్యార్థి

గురువులను గౌరవించు
నిన్ను శిల్పంగా తీర్చిదిద్దేది గురువు
కాస్త క్రమశిక్షణ అలవరుచుకో
వినయ విధేయతలు కలిగి యుండు
ఇవే నిన్ను ఉన్నత శిఖరమెక్కించేవి

ఓ ప్రియమైన విద్యార్థి
చెడు అలవాట్లకు బానిస కాకూడదు
మత్తు పదార్థాల జోలికి వెళ్ళద్దు
ఇవే నీ భవిష్యత్తును నాశనం చేసేవి

నువ్వు కీర్తి శిఖరాలు అధిరోహించాలనుకునేది
నీ గురువు మాత్రమే

ఓ ప్రియమైన విద్యార్థి
గురువు దండిస్తే కోపాన్ని పెంచుకోకు
తలిదండ్రులు దండించారనుకో
కోపగించిన దండించిన
నువ్వు గొప్పవాడివి కావాలనే కదా

ఓ ప్రియమైన విద్యార్థి
నీ వేషధారణతో గురువులకు
ఇబ్బంది కలిగించకు
సినిమా హీరోలను అనుకరించకు
ఆదర్శంగా తీసుకోకు
నీ జీవితంలో నిజమైన హీరోలు అమ్మానాన్నలు గురువులే

ఈ వాస్తవాన్ని గుర్తుంచుకో

ఓ ప్రియమైన విద్యార్థి
విద్యాబుద్ధులు చెప్పే గురువుకు నమస్కారం
పెట్టు
ఈ సంస్కారమే నీలో
లోపించినట్టుంది
పెద్దలను గౌరవించడం నేర్చుకో
పిల్లలను ప్రేమించడం అలవర్చుకో
నైతిక విలువలు పెంపొందించుకో
నీ గురువులకు గొప్ప వాడిగా
ఎదిగి చూపించు



రచన:
చంద్రకాంత్ యాదవరం
9441762105

## ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తాళం పన్ను వసూల్ పై ప్రత్యేక దృష్టి



**చెన్నూర్ మార్చి 24 (నినాదం న్యూస్):** చెన్నూర్ మునిసిపాలిటీలో పేరుకు పోయిన ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు మునిసిపల్ అది ,కారులు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ నెల చివరిలోగా నూరుశాతం వసూళ్లే లక్ష్యంగా అధికారులు వివిధ రకాల ప్రణాళికలు రూపొందించారు.. సోమ వారం చెన్నూర్ పారెస్ట్ డివిజన్ కార్యాలయం,ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం పన్ను చెల్లించడం లేదని కార్యాలయానికి మున్సిపల్ అధికారులు తాళాలు వేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మూడు లక్షల నలభై మూడు వేల బకాయిలు ఉన్నాయని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు గతంలో నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో తాళాలు వేశామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పూర్వవిద్యార్థుల అపూర్వ విరాళం




**చెన్నూర్ మార్స్ 24 (నినాదం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చెన్నూర్ యొక్క అవసరాలను తెలుసుకొని కొందరు పూర్వ విదార్థులు స్పందించారు..కళాశాల పూర్వి విద్యార్థులు కే మహేష్ ఎం శేఖర్ కే వికాస్ ఏ శ్రీనివాస్ లు సంయుక్తముగా 25 వేల విలువ గల బీరువా, రెండు సీలింగ్ ఫ్యాన్లు మతసిస్ కేబుల్ వీరాళముగా కళాశాలకు అందజేశారు ఈ సంధర్భగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డె. యం.వి. పట్వర్ధన్ గారు. మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కూళాశాల అవసరాలు గుర్తించి విరాళము ఇవ్వడము పూర్వ మాహర్షణీయమని, మరింత సహకారాన్ని పూర్త విద్యార్థుల నుండీ కోరుతున్నామని, తెలుపుతూ వీరాళము ఇచ్చిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదములు తెలియ చేశారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. కళాశాల వల్ల తాము ఎదిగామని, అప్పటి అధ్యాపకులు నుండి క్రమశిక్షణ తో కూడిన విద్య అభ్యసించామని, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు భవిష్యత్తులో కొనసాగిస్తామని తెలియ చేశారు.ఈ కారక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ యం కిషోర్ కుమార్, పూర్వ విద్యార్థులు సమన్వయ కర్త సీ.హెచ్ శ్రీనివాధ్ ఐ క్యు ఏసి సమన్వయ కర్త ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్వర్షా మరియు అధ్యాపక బృందం విద్యార్థులు, పాల్గొన్నారు

## గుడుంబా స్థావరం పై నీల్వాయి పోలీసుల దాడి



**చెన్నూరు మార్చి 24 (నినాదం న్యూస్):** వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాల పై నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అటవీ సమీప ప్రాంతాల్లో స్థావరాం ఏర్పాటు చేసుకొని గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. గుడుంబా తయారు చేస్తున్న నిందితులు పోలీసులను చూసి అటవీ ప్రాంతంలోకి పారిపోయారని నిల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ తెలిపారు ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంతటి వారైనా వదిలేది లేదని అన్నారు పారిపోయిన నిందితులను త్వరలో పట్టుకొని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని నీల్వాయి ఎస్ఐ పేర్కొన్నారు

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**కొముురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 24(నినాదం న్యూస్):** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ దండేవిటల్ అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జై బాపు , జై భీమ్, జై సంవిధాన్ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడారు.దేశ ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కాపాడాలని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్సీ సూచించారు. ఈ కార్యక్రమంములో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడం గణపతి, కౌటాల మాజీ ఎంపీపీ బసర్గర్ విశ్వనాథ్, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డబ్బుల నానయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన కౌటాల క్రికెట్ ప్రీమియర్ లీగ్



**కొముురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 24(నినాదం న్యూస్):** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మినీ స్టేడియంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న కౌటాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు సోమవారం ముగిశాయి. ప్రీమియర్ లీగ్ లో పది జట్లు పోటీ పడగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఎస్ ఎన్ టి ఎన్, గేమ్ చేంజర్ జట్లు పోటీపడ్డాయి. అందులో గేమ్ చేజర్ జట్టు ప్రథమ, ఎస్ ఎన్ టి ఎన్ జట్టు ద్వితీయ స్థానంలో గెలుపొందాయి. ప్రథమ స్థానంలో గెలుపొందిన గేమ్ చేంజర్ జట్టుకు ఎమ్మెల్సీ దండేవిటల్ లక్ష రూపాయలు బహుమతిగా అందజేశారు. ద్వితీయ స్థానంలో గెలుపొందిన ఎస్ ఎన్ టి ఎన్ జట్టుకు కౌటాల సీఐ ముత్యం రమేష్ తన తండ్రి స్వర్గీయ ముత్యం రాజయ్య జ్ఞాపకార్థంగా ద్వితీయ బహుమతిగా ఇచ్చిన 50 వేలు రూపాయలు నగదును కాగజ్నగర్ డిఎస్పి రామానుజన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌటాల సిఐ ముత్యం రమేష్, ఎస్సై మధుకర్, ఎంపీడీవో ప్రసాద్, మాజీ ఎంపీపీ విశ్వనాథ్, కౌటాల గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, స్థానిక నాయకులు తిరుపతి, డబ్బా బాబు, రవీందర్ గౌడ్, డబ్బా గోపాల్, కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ సేవ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### -వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు మరో అడుగు ముందుకు




**పెద్దపల్లి రూరల్ మార్చ్ 24(నినాదం):** పట్టణంలోని కూనారం రోడ్డులో గల మాజీ ఎమ్మెల్యే దివంగత గీట్ల ఎమ్మెల్యే ముకుంద రెడ్డి విగ్రహం వద్ద చలివేంద్రాన్ని,ఎమ్మెల్యే విజయరమణ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సంద ర్భంగా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపక అధ్యక్షులు కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,చుట్టుపక్కల గ్రామాల వారు పెద్దపల్లి పట్టణానికి వచ్చి వారి పనులు ముగించుకొని వెళ్ళిపోతారు.అందులో భాగంగా గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు, పట్టణ ప్రజలకు వేసవికాలంలో దాహం తీర్చేందుకు మంచి నిర్ణయం తీసుకున్నారని పలువురు కుక్క శ్రావణ్ కుమార్ ను అభినందించారు.చలివేంద్రం ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున యువకులు తరలివచ్చారు.పెద్దపల్లి మాదిగ కుల పెద్దలు కుక్క అవినాష్,బొంకురి నరేందర్,బొంకూరి సురేందర్ సన్నీ, బీఎస్పీ నాయకురాలు శారద,కుక్క అశోక్,కుక్క శ్రావణ్,వడ్డేపల్లి రాజు,బొంకురి కిష్టయ్య వడ్డేపల్లి ఎల్లేష్, కుక్క సన్నీ,కుక్క విజయ్,కుక్క ప్రణయ్ భాస్కర్,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

### -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి 24(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ చెందిన మెంగని శ్రీనివాస్ మందమర్రి శివారులో తనకు గల భూమిని కొందరు అక్రమంగా తనకు తెలియకుండా పట్టా చేయించుకున్నారని, ఈ విషయమై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నందున ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు, పట్టా మార్పులు జరగకుండా బ్లాక్ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణానికి చెందిన కత్తెరమల్ల లింగమూర్తి తన తాతల నుండి వస్తున్న పట్టా భూమిలో కొంత భాగాన్ని అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.నెన్నెల మండల కేంద్రానికి చెందిన నాగపురి శంకర్ తనకు గల భూమి ధరణి ద్వారా ప్రాణహిత- చేవెళ్ల పథకంలో భాగంగా తప్పిదంగా నోటిఫై చేశారని, తాను ఎలాంటి అవార్డు అమౌంటు, ఇతర లాభం పొందలేదని, ఇట్టి భూమిని సవరించి పహాణి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన పెసరి మల్లేష్ కుటుంబంలో పంపకాలు జరుగగా తనకు వచ్చిన వాటా భూమి వివరాలు తన పేరిట ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన నల్లగొండ వెంకటి తన భూమి పాల్వాయి ప్రాజెక్టు 'సాలిగాం' ఎర్రవాగు లింకు కాలువలో కోల్పోయానని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన పగిడి కవిత తాను గతంలో అంగన్వాడీ స్కూల్ టీచర్గా, ఆయాగా పని చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రక్రియలో రిపోర్టులు రాశానని, తనకు ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక ప్రతినిధి నగురారపు సుమన్ తన దరఖాస్తులో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి దివ్యాంగుడికి కేటాయించాలని, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచాలని, సదరం శిబిరాలలో స్లాట్లను 100కు పెంచాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రతినిధి మాధవరపు వెంకటరమణరావు జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న, వరి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దాసరి సృజన తనకు లక్సెట్టిపేటలో రెండు పడక గదుల ఇల్లు వచ్చిందని, సంవత్సరాలుగా కిరాయి ఉంటున్న తమకు ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## యువత బెట్టింగ్ యాప్స్ జోలికి వెల్లొద్దు



**కొముురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 24(నినాదం న్యూస్):** యువత బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ జోలికి వెళ్ళొద్దని కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల పోలీస్ స్టేషన్ వేదికగా వాలీబాల్ టోర్నమెంట్ ను జిల్లా పోలీస్ శాఖ సోమవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ హాజరయ్యి, రిబ్బన్ కట్ చేసి, శాంతికపోతలు, బెలూన్స్ ఎగరవేసి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... యువతకు నిత్యజీవితంలో క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈ టోర్నమెంట్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 64 జట్లు పాల్గొంటున్నాయని, మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ లో ఎల్లుండి ఫైనల్స్ లో మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. యువత ప్రజలు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని అన్నారు. బెట్టింగ్ యప్స్, లోన్ యాప్స్ వంటి వాటి జోలికి వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. యువత మాదకద్రవ్యాలు, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహాయం చేయరాదని కోరారు.మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, కౌటాల సిఐ ముత్యం రమేష్ , సీఐ లు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస రావు, కౌటాల ఎస్సై మధుకర్, ఎస్ఐలు నరేష్, ప్రవీణ్, కొముురయ్య, రాజు, సందీప్, మహేందర్ ఇతర పోలీసు సిబ్బంది, జిల్లాలోని వివిధ గ్రామాలలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**మంగపేట, మార్చి 24 ( నినాదం న్యూస్ ) :** కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య అన్నారు. మండలంలోని బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దన్నూరి పోతురాజు కుమారుడు సాయికిరణ్ ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి కాపాడుకుంటుందని వెల్లడించారు. పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ విస్మరించదని ప్రతి ఒక్కరు కష్టాల్లో ధైర్యంగా ఉండాలని, అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందనే విషయాన్ని మరవ కూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి దీగొండ కాంతారావు, నాయకులు గంగినేని శేషగిరిరావు, బసారికాని నాగార్జున, మైప లాలయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి రాంబాబు, బసారికాని హరికృష్ణ, మోడెం సత్యం, చీమల శ్రీనివాస్, బోడ జయరాజు, బోడ బొర్రయ్య, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలింత

**చౌటుప్పల్,మార్చి24(నినాదం న్యూస్):** ప్రసవం కోసం ప్రభుత్వాసుపత్రికి వెళితే నిర్లక్ష్యంగా వ్యవహరించి దుర్భషలాడి మానసిక క్షోభను గురిచేసిన వైద్యులు డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, డాక్టర్ దేవేందర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జవ్వాజీ సాత్విక అనే బాలింత సోమవారం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. చౌటుప్పల్ పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి అయిన ఈసం లింగమ్మ కుమార్తె జవ్వాజి సాత్విక బీబీనగర్ మండలం వెంకిర్యాలలో నివాసముంటుంది. రెండవ ప్రసవం కోసం సాత్విక చౌటుప్పల్లోని తల్లిగారింటికి వచ్చింది. పేద కుటుంబం కావడంతో ఆమె చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి కార్డును పొందింది. ఆమెకు ప్రతి 15 రోజులకు ఒకసారి పరీక్షలు నిర్వహించారు. ఈనెల 10న ప్రభుత్వ ఆసుపత్రిలో టీవీ స్కాన్ చేయించారు. అక్కడ స్పష్టంగా లేకపోవడంతో, డాక్టర్ అలివేలు తన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి రూ.2,000 వసూలు చేసి, మళ్ళీ టీవీ స్కాన్ చేయించారు. తల్లి , బిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పి తిరిగి పంపించివేశారు. ఈనెల 12 ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు, వైద్యులు నన్ను పరీక్షించి, అంతా బాగానే ఉందని చెప్పారు. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాత, మరుసటి రోజు రమ్మని అడిగారు. 13వ తేదిన డెలివరీకి వెళితే ఆ రోజు తనను చాలా అవమానించారని బాధితురాలు సాత్విక తెలిపారు. డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, డాక్టర్ దేవేందర్ నా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, నా పేదరికంను అవమానించి ,అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడారని తెలిపారు. ఇది తనకు తీవ్ర మానసిక క్షోభ కలిగించిందని, తన ప్రాణాన్ని కాపాడటానికి త్వరగా వైద్య సహాయం అందించమని వేడుకున్నప్పుడు, నన్ను రక్షించాల్సిన వైద్యులు చాలా నిరుత్సాహపరిచే విషయాలు చెప్పారన్నారు. నాకు ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం చేయకపోవడంతో నా కుటుంబం, నా పరిస్థితిని గ్రహించి, తనను ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రసవం చేయించారని అన్నారు. గర్భిణీ స్త్రీలను అగౌరవపరచడం, దుర్భాషలాడడం ,అవమానించడం , ప్రైవేట్ ఆసుపత్రులకు (వారి స్వంత ఆసుపత్రులు) పంపినందుకు డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప ,డాక్టర్ దేవేందర్లను విచారించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణిలో నీటి ఎద్దడి సమస్యపై అర్జీ



**మల్హర్ మార్చి 24 (నినాదం న్యూస్):** మల్హర్ మండలం తాడిచర్లలో తాగునీటి సమస్యపై తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ నాయకులు అర్జీ సమర్పించారు. తాడిచర్ల గ్రామంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగడంలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాగునీటి సమస్య తీర్చాలని ప్రజావాణిలో బీజేపీ నాయకులు అధికారులకు విన్నవించడంతో స్పందించిన ఎంపీడీఓ మిషన్ భగీరథ ఇంచార్జీకి ఫోన్ చేసి మాట్లాడారు. గ్రామంలో నీటి సమస్యలేకుండా చేస్తామని, సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అంగజాల సంజీవ్, రాళ్లబండి ప్రశాంత్, అంగజాల రాకేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రాణా ప్రతాప్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఖానాపురం మార్చి24 ( నినాదం న్యూస్ ) :** ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన అందె సరోజన ఇటీవల అకాల మరణం చెందింది. వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి పది వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఖానాపురం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు , బీజేవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ , నార్లపురం పాపయ్య కలకోటీ సహదేవ్ ఎర్ర కళ్యాణి షేక్ ఖలీల్ అందె నాగార్జున అందె రాము అందె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మపల్లిలో సిపిఐ జండా ఆవిష్కరణ




**చింతపల్లి, మార్చి 24 (నినాదం న్యూస్):** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ నాయకులు రవీంద్ర చారి, మండల సిపిఐ కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సిపిఎం కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కతోనే అభివృద్ధి సాధ్యం

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి



**మంగపేట, మార్చి 24 ( నినాదం న్యూస్ ) :** ములుగు నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర మంత్రి సీతక్కతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. మండలంలోని రాజుపేట గ్రామంలో 25 లక్షల రూపాయలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను సోమవారం జయరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క మంగపేట మండలంలో మూడు కోట్ల 60 లక్షల రూపాయల నిధులను నూతన రోడ్ల నిర్మాణం కోసం మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్, మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పక్షుల దాహార్తిని తీర్చేందుకు నీటి తోట్టెలు ఏర్పాటు



**మంగపేట, మార్చి 24 ( నినాదం న్యూస్ ) :** వేసవికాలం దృష్ట్యా ఆకాశ పక్షుల దాహర్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో నీటి తోట్టెలు ఏర్పాటు చేసినట్లు మండల పంచాయతీ అధికారిని ( ఎం.పీ.ఓ ) ఎం.మమత తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలోని పల్లె ప్రకృతి వణాలు, ఇతర ప్రదేశాలలో ఈ నీటి తోట్టెలు ఏర్పాటు చేసినట్లు ఎం.పీ.ఓ ఎం.మమత సోమవారం తెలిపారు.

